

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో రాష్ట్ర మంత్రి లోకేష్ భేటీ


4

## నేరస్థుడికి మరణశిక్ష పడేలా చూడాలి

- పెట్రోల్ దాడికి గురైన ఇంటర్ విద్యార్థిని మృతిపై సీఎం చంద్రబాబు స్పందన
- ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరపాలి
- వేగంగా విచారణ పూర్తిచేసి శిక్షపడేలా చూడాలి
- మహిళలపై అఘాయిత్యాలు చేసేవారికి ఈ శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలి
- పోలీసు అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం

2 లో





## డయేరియా మరణాలపై పూర్తిస్థాయి విచారణ

- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- విజయనగరం జిల్లా గొర్లలో అతిసారపై సీఎం సమీక్ష
- వైద్యశిబిరాలు కొనసాగించాలని ఆదేశం
- బాధితులకు అండగా నిలవాలని సూచన

2లో

## పచ్చినెత్తురు తాగే నరరూప రాక్షసుడివి..!



- నీ పార్టీ పునాదులే నేరాలు, ఘోరాలు
- నీ పాలనలో వేలాది మహిళలు, వందలాది ఎస్సీలు, ఎస్టీలు హత్యకు గురయ్యారు
- మహిళలపై అఘాయిత్యాలకు లెక్కేలేదు
- నువ్వు కూడా శాంతి,భద్రతలపై మాట్లాడుతున్నావా?
- దమ్ముంటే నా ప్రశ్నలకు బదులివ్వు
- జగన్ రెడ్డిపై మండిపడ్డ మంత్రి లోకేష్

3 లో

## ఐదేళ్లలో స్వర్ణాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం

- పల్లెపండుగలో మంత్రి సుభాష్

5



## ఏటికొప్పాక, కొండపల్లి కళాకారులకు శుభవార్త

- అంకుడు, తెల్లపొనికి చెట్లు విస్తారంగా పెంపు
- ఉపాధి హామీ పథకంలో పెంచేందుకు ఏర్పాట్లు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సన్నాహాలు

4లో



5

## బాధితులకు అండగా సీఎంఆర్ఎఫ్

- మంత్రి కొల్లు రవీంద్ర



## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు టీడీపీ అభ్యర్థులు ఆలపాటి, పేరాబత్తుల

అమరావతి (చైతన్యరథం): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు టీడీపీ అభ్యర్థులను ఖరారు చేశారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా - ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ని, ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరబత్తుల రాజశేఖరంని ఖరారు చేసినట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వీరిద్దరి అభ్యర్థిత్వాలు ఖరారు చేసినట్లు పల్లా తెలిపారు.



## ఏటా నాలుగు చోట్ల డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శనలు

4

- అమరావతిలో పది ఎకరాల్లో శాశ్వత ప్రదర్శన కేంద్రం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

# నేరస్థుడికి మరణశిక్ష పడేలా చూడాలి

- పెట్రోల్ దాడికి గురైన ఇంటర్ విద్యార్థిని మృతిపై సీఎం చంద్రబాబు స్పందన
- ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరపాలి
- వేగంగా విచారణ పూర్తిచేసి శిక్షపడేలా చూడాలి
- మహిళలపై అఘాయిత్యాలు చేసేవారికి ఈ శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలి
- పోలీసు అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం



అమరావతి (చైతన్యరథం): కడప జిల్లా బద్వేల్‌లో ప్రేమోన్మాది పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తీవ్రంగా గాయపడిన ఇంటర్ విద్యార్థిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థిని ఒక దుర్మార్గుడి దుశ్చర్యకు బలికావడంపై ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై తొలినుంచీ పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి... ఎప్పటికప్పుడు ఆమెకు అందుతున్న చికిత్స గురించి, కేసు విచారణ గురించి తెలుసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేశామని సీఎంకు కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు వివరించారు. వేగంగా విచారణ పూర్తి చేసి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడం అంటే.... హంతకుడిని త్వరగా, చట్టబద్ధంగా శిక్షించడమేనని సీఎం అన్నారు. ప్రత్యేక కోర్టులో ఫాస్ట్ ట్రాక్ విధానంలో ఈ కేసు విచారణ పూర్తి చేసి నిందితుడికి శిక్షపడేలా చూడాలని పోలీసు అధికారులను సీఎం ఆదేశించారు. ఘటనలో నేరస్తుడికి మరణ శిక్ష, లేదా ఆ స్థాయి శిక్ష పడేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. మహిళలు, ఆడబిడ్డలపై అఘాయిత్యాలు చేసేవారికి ఈ ఘటనలో పడే శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలన్నారు.

### పెళ్లిచేసుకోవాలని అడిగితే..


నిందితుడు

వైఎస్ఆర్ జిల్లా బద్వేలు సమీపంలో శనివారం ప్రేమోన్మాది చేతిలో పెట్రోల్ దాడికి గురైన ఇంటర్ విద్యార్థిని కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం చనిపోయింది. శనివారం విద్యార్థినిపై ప్రేమోన్మాది విఘ్నేష్ పెట్రోల్ పోసి నిప్పంటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే నింది తుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెళ్లి చేసుకోవాలని కోరడం వల్లే దాడి చేశాడని పోలీసులకు బాలిక ఫిర్యాదు చేసింది. కడప రిమ్స్‌లో బాధితురాలి నుంచి జడ్జి వాంగ్మూలం తీసుకున్నారు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతోనే విఘ్నేష్ నిప్పంటించినట్లు బాలిక తెలిపింది.

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపిన వివరాల మేరకు.. బాధిత బాలిక (16) ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. కడపలోని ఓ హోటల్లో వంట మాస్టర్‌గా పని చేస్తున్న విఘ్నేష్‌తో చిన్నప్పటి నుంచీ స్నేహం ఉంది. అతడికి వివాహం కాగా భార్య గర్భిణి. శుక్రవారం ఉదయం అతడు విద్యార్థినికి ఫోన్ చేసి శనివారం తనను కలవాలని కోరాడు. లేదంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. దాంతో ఆ బాలిక శనివారం కళాశాల నుంచి ఆటోలో బయలుదేరగా విఘ్నేష్ మధ్యలో ఆ ఆటో ఎక్కాడు. ఇద్దరూ బద్వేలుకు పది కి.మీ. దూరంలో ఉన్న పీపీ కుంట చెక్‌పోస్టు వద్ద ఆటో దిగి సమీపంలోని ముళ్లపొదల్లోకి వెళ్లారు. కొంతసేపటికి విఘ్నేష్.. బాలికపై పెట్రోల్ పోసి నిప్పంటించి పరారయ్యాడు. కొందరు మహిళలు ఆమెను గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. బాలికను హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. 80 శాతం కాలిన గాయాలతో ఉన్న బాలిక.. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతిచెందింది.

### పథకం ప్రకారమే

బాలికపై దాడి చేయాలనే పథకంతోనే విఘ్నేష్ ఆమెకు ఫోన్ చేశాడని ఎస్పీ తెలిపారు. కడప నుంచి వచ్చేటప్పుడు ముందుగానే పెట్రోల్ బాటిల్ బ్యాగ్‌లో పెట్టుకొని బయల్దేరాడు. పథకం ప్రకారమే ఆమెపై పెట్రోల్‌తో దాడి చేశాడు. గతంలో కూడా ఇద్దరి మధ్య పెళ్లి ప్రస్తావన రావడంతో విఘ్నేష్.. కొంత కాలం దూరం పెట్టాడు. ఆ తర్వాత మళ్లీ ఇద్దరూ దగ్గరయ్యారు. పెళ్లి చేసుకోవాలని శనివారం కూడా బాలిక ఒత్తిడి చేయడంతో విఘ్నేష్ ఘాతుకానికి ఒడిగట్టాడు. ఘటనా స్థలిలో అన్ని ఆధారాలు సేకరించాం, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడికి త్వరగా శిక్ష పడేలా చూస్తాం" అని ఎస్పీ తెలిపారు.

### కఠినశిక్ష పడేలా చూస్తాం: హోం మంత్రి అనిత



కడపజిల్లాలో పెట్రోల్ దాడికి గురైన విద్యార్థిని మృతి పట్ల హోం మంత్రి వంగలపూడి అనిత విచారం వ్యక్తం చేశారు. తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెంద దం దిగ్భ్రాంతికరమన్నారు. బాలికపై దాడి అనంతర దృశ్యా లు, పరిస్థితులు తనను తీవ్రంగా కలచివేశాయన్నారు. పెట్రోల్ పోసి నిప్పంటించిన విఘ్నేష్ అనే నిందితు డిని అదుపులోకి తీసుకున్నామని, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు నేతృత్వంలో నాలుగు బృందాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టి అరెస్ట్ చేశారన్నారు. ఇంతటి దారుణానికి ఒడిగట్టిన నిందితుడిని,అందుకు సహకరించిన వారిని చట్టప్రకారం వెంటనే కఠిన శిక్షపడేలా చేస్తామని,బాధితురాలి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

### వదిలిపెట్టం: మంత్రి సవిత



బద్వేల్ ఘటనకు కారణమైన నిందితుడిని వదిలేది లేదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టం చేశారు. బాధితురాలి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. బాలిక మృతి బాధాకరం. నిందితుడు విఘ్నేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనికి కఠిన శిక్ష పడేలా చేస్తాం. ప్రత్యేక కోర్టు లో ఫాస్ట్ ట్రాక్ విధానం ద్వారా కేసు త్వరితగతిన విచారిస్తాం. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి సవిత తెలిపారు.

# డయేరియా మరణాలపై పూర్తిస్థాయి విచారణ

- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- విజయనగరం జిల్లా గొర్లలో అతిసారపై సీఎం సమీక్ష
- వైద్యశిబిరాలు కొనసాగించాలని ఆదేశం
- బాధితులకు అండగా నిలవాలని సూచన

అమరావతి (చైతన్యరథం): విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం గొర్లలో డయేరియా మరణాలపై పూర్తిస్థాయి విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. డయేరియాతో 8 మంది చనిపోయిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం గ్రామంలో ఉన్న పరిస్థితిని, బాధిత ప్రజలకు అందుతున్న వైద్య సాయాన్ని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. డయేరియా వల్లనే మరణాలు అనే అంశంపై వైద్యశాఖ అధికారులతో మాట్లాడారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని, సురక్షిత తాగునీరు అందజేస్తున్నామని ముఖ్యమంత్రికి జిల్లా అధికారులు తెలిపారు. అయితే అసలు ఘటనకు కారణాలపై పూర్తి స్థాయి విచారణ జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. దీనిలో భాగంగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. విజయానంద్ తో మొత్తం ఘటనపై విచారణ జరిపించాలని నిర్ణయించారు. మరణాలకు అసలు కారణం ఏమిటి, ఆయా ప్రభుత్వ శాఖల పరంగా ఉన్న సమస్యలు ఏమిటి అనేది తెలుసుకునేందుకు సమగ్ర విచారణ జరపాలని సీఎం నిర్ణయించారు. ఆ ప్రాంతంలో నీటిని ఎప్పటికప్పుడు పరీక్షలకు పంపాలని.. సమస్య పరిష్కారం అయ్యేవరకు సురక్షిత తాగునీరు సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. వైద్య శిబిరాలు కొనసాగించాలని సూచించారు. వైద్యఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రజలకు ధైర్యం చెప్పి....సమస్య పరిష్కారం అయ్యేవరకు వారికి అండగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

### ఆందోళన వద్దు: మంత్రి కొండపల్లి



గుర్లలో తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. డయేరియా ప్రబలటానికి కారణాలేమిటో అర్థం కావడంలేదని అధికారులు తెలిపారు. పూర్తిగా వివరాలు సేకరించి ప్రజలు త్వరగా కోలుకునేలా చూడాలని మంత్రి ఆదేశించారు. బాధితులుఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తుందని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.

### ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు: కిమిడి నాగార్జున



విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున మాట్లాడుతూ.. జిల్లాలో డయేరియా కేసుల విషయంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా వైసీపీ నేతల వ్యాఖ్యలు ఉన్నాయని, తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థలు కూలిపోయాయని.. ఐదేళ్లలో ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించారా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఇంత వరకు ఎందుకు గ్రామాన్ని సందర్శించలేదని కిమిడి నాగార్జున నిలదీశారు.



## వరద బాధితులకు విరాళం

ముఖ్యమంత్రి సహాయ నిధికి మైత్రి మూవీస్ అధినేత ఎర్నేని నవీన్ రూ. 25 లక్షలు, డాక్టర్ సోమరాజు రూ. 5 లక్షలు విరాళం ఇచ్చారు. హైదరాబాద్‌లో ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి చెక్కులు అందించారు.

### టీడీపీ మైనారిటీ నేత కరీముల్లా మృతికి

## సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి (చైతన్యరథం): టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుంటూరు తూర్పు నియోజకవర్గానికి చెందిన షేక్ కరీముల్లా మృతి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కరీముల్లా మృతి బాధాకరం అని అన్నారు. కింది స్థాయి నుండి రాష్ట్ర నేతగా కరిముల్లా ఎదిగారన్నారు. కరిముల్లా కుటుంబ సభ్యులకు సీఎం సానుభూతిని తెలిపారు.

# ఇది అమరావతి పునరుజ్జీవం

**- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**



అమరావతి (చైతన్యరథం): సీఆర్డీఏ కార్యాలయ భవన పనులతో ఏపీ రాజధాని నిర్మాణానికి మళ్లీ శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగిన అంశమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రివర్గం, అధికారులు, ప్రజలకు ఆయన ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఇది అమరావతి పునర్నిర్మాణం కంటే పునరుజ్జీవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజధాని రాష్ట్రానికి మధ్యలో ఉండాలని, అసెంబ్లీ, సీఎం, మంత్రులు, అధికారుల కార్యాలయాలు, కోర్టు భవనాలు.. ఇలా అన్నీ ఒకే చోట ఏర్పాటు చేయడం ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయడం ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు.

ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులతో కలిసి రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భం మరువలేనిదన్నారు. తాను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఏపీ రాష్ట్రాభివృద్ధిని ఆకాంక్షించి అమరావతిలో సదుపాయాల కల్పనకు రూ.1000 కోట్లు కేటాయించానని గుర్తుచేసుకున్నారు. మళ్లీ రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించేందుకు ముందుకు రావటం హర్షించదగిన విషయమన్నారు. పట్టు వదలకుండా, బెదరకుండా, అణచివేతలను ఎదుర్కొంటూ అమరావతి రైతులు సాగించిన ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందని, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుందన్నారు. అమరావతి కోసం సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఏపీ రాజధానిగా అమరావతి నిర్మాణం త్వరితగతిన పూర్తయి, ప్రజలకు అందుబాటులోకి రావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దేశానికి ఆదర్శంగా ముందుకు సాగాలని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం

**- మంత్రి నాదెండ్ల మనోహర్**



తెనాలి (చైతన్యరథం): దీపావళి సందర్భంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు భాగంగా ఆదివారం తెనాలి నియోజవర్గంలో ఐదు గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి ఒక కోటి 25 లక్షల రూపాయలతో అంతర్గత సీసీ రహదారి నిర్మాణ పనులకు మంత్రి నాదెండ్ల మనోహర్ శంకుస్థాపన చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పార్టీల ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్‌లో 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఒకటి అన్నారు. ఈ పథకం కింద లబ్ధిదారులకు ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తారు. ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకాన్ని దీపావళి నుండి ప్రారంభిస్తాం. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితంగా అందివ్వనున్నాం. ఈ పథకానికి ఏడాదికి మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. వచ్చే క్యాబినెట్ సమావేశంలో ఈ పథకానికి అనుమతి తీసుకుంటాం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన అందిస్తోందని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు.

## అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణిని సత్కరించిన శాప్ ఛైర్మన్



తిరుపతి (చైతన్యరథం): అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి ఇటిమరపు రజనిని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు సత్కరించారు. తిరుపతిలోని శాప్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఛైర్మన్ రవినాయుడిని రజని కలిశారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆమెను శాలువాతో సత్కరించి గౌరవించారు. శాప్ ఛైర్మన్ దృష్టికి ఆమె పలు సమస్యలను తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో రాష్ట్ర మంత్రి లోకేష్ భేటీ





ఢిల్లీ (చైతన్య రథం): కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు.

ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఈ భేటీలో 40 నిమిషాల పాటు అనేక అంశాల పై ఇరువురి మధ్య చర్చ జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో చేపట్టిన అనేక కార్యక్రమాలను అమిత్ షా కు మంత్రి లోకేష్ వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్నందుకు అమిత్ షా కు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలు అధిగమించి రాష్ట్రం బలమైన శక్తి గా ఎదిగేందుకు కేంద్ర సహాయం ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా భరోసా ఇచ్చారు.

ఈ సమావేశంపై ఎక్స్‌లో మంత్రి లోకేష్ స్పందించారు.

కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో సమావేశం చాలా ఫలవంతంగా జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని తాజా పరిణామాల గురించి ఆయనకు తెలియజేశాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మళ్లీ బలమైన ఆర్థిక శక్తిగా పునరుజ్జీవం పొందేలా.. కోట్లాది తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి.. అద్భుతమైన నిబద్ధతతో కృషి చేస్తున్న అమిత్ షా కు కృతజ్ఞతలు తెలుపుతున్నాన న్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి గొప్ప భవిష్యత్తు సృష్టించడంలో.. అమిత్ షా అందిస్తున్న నిరంతర మార్గదర్శనానికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నానని లోకేష్ పోస్ట్ చేశారు.

# ఏటికొప్పాక, కొండపల్లి కళాకారులకు శుభవార్త



- అంకుడు, తెల్లపాణికి చెట్లు విస్తారంగా పెంపు
- ఉపాధి హామీ పథకంలో పెంచేందుకు ఏర్పాట్లు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సన్నాహాలు

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ హస్త కళల విశిష్టతను తెలిపే ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు రూపొందించే కళాకారులకు ఉప ముఖమంత్రి పవన్ కళ్యాణ్ శుభవార్త అందించారు. ఏటికొప్పాక బొమ్మల తయారీకి ముడి సరుకుగా ఉపయోగపడే అంకుడు కర్ర, కొండపల్లి బొమ్మలకు అవసరమయ్యే తెల్ల పాణికి చెట్లను విస్తారంగా పెంచాలని అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ప్రస్తుతం ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మల తయారీదారులకు వారికి అవసరమయ్యే కర్ర లభ్యత కష్టంగా మారింది. ఆ చెట్ల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. ఈ సమస్యను ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మల కళాకారులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు.

దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆ కళాకారులకు అందుబాటులో ఉండేలా అంకుడు, తెల్ల పాణికి చెట్లు పెంచడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా అంకుడు, తెల్ల పాణికి చెట్లు పెంచాలన్నారు. అటవీ ప్రాంతాల్లోనూ... ఏటికొప్పాక, కొండపల్లి పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ, అటవీ, సామాజిక స్థలాల్లో వీటి పెంపకంపై దృష్టి సారించాలన్నారు.

ఉప ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా అంకుడు, తెల్ల పాణికి చెట్లు పెంపకానికి రంగం సిద్దమైంది. భవిష్యత్తు అవసరాలను పరిగణనలోకి తీసుకొని కనీసం రెండు మూడు తరాలకు సరిపడా చెట్లను పెంచేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ కృష్ణ తేజ ఆదేశాలు విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ హస్త కళలను ప్రోత్సహించే దిశగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలు చర్యలు తీసుకొంటున్నారు. రాష్ట్ర అతిథులను గౌరవపూర్వకంగా సత్కరించే సందర్భంలో అందించే బహుమతులుగా ఆంధ్రప్రదేశ్ కళాకారులు తీర్చిదిద్దిన కళాకృతులను ఎంపిక చేసి వాటినే ఇస్తున్నారు.

# ఏటా నాలుగు చోట్ల డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శనలు

**- అమరావతిలో పది ఎకరాల్లో శాశ్వత ప్రదర్శన కేంద్రం**

**- సరస్ ముగింపు కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



విజయనగరం (చైతన్యరథం): మహిళా స్వయంశక్తి సంఘాల సభ్యులు తాము తయారు చేసిన హస్తకళాకృతులు, ఉత్పత్తి చేసిన వస్తువులు ఏడాది పొడవునా మార్కెటింగ్ చేసుకొనేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లను సెర్ప్ ద్వారా చేస్తున్నట్టు రాష్ట్ర సెర్ప్, చిన్నమధ్యతరహా పరిశ్రమలు, ఎన్నారై వ్యవహారాల శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం రాష్ట్రంలో ప్రతి ఏటా నాలుగు చోట్ల అఖిల భారత డ్వాక్రా బజార్ ప్రదర్శనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. దీనితోపాటు అమరావతిలో పది ఎకరాల్లో శాశ్వత స్థాయిలో డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకం, ప్రదర్శన కోసం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు తగిన స్థలం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరామని, అందుకు ఆయన అంగీకరించారని చెప్పారు. అఖిలభారత డ్వాక్రా బజార్-2024 సరస్ ముగింపు సందర్భంగా విజయనగరంలో లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్డులోని సరస్ ప్రాంగణం వద్ద ఆదివారం నిర్వహించిన సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని మహిళా స్వయంశక్తి సంఘాల సభ్యులకు ఇతర ప్రాంతాల్లో తయారయ్యే విభిన్న ఉత్పత్తుల గురించి తెలుసుకొనే ఒక గొప్ప అవకాశాన్ని యీ ప్రదర్శన కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు. జిల్లా ప్రజలు వివిధ ప్రాంతాల్లో తయారయ్యే విభిన్న రకాల ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు మంచి అవకాశం ఏర్పడిందన్నారు. పదిరోజుల ప్రదర్శనలో రూ.7.20 కోట్ల విలువైన ఉత్పత్తుల విక్రయాలు జరగడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనకు వివిధ ప్రాంతాల నుంచి స్టాల్స్ ఏర్పాటు నిమిత్తం వచ్చిన డ్వాక్రా సంఘాల వారికి మంచి ఆతిథ్యం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇంటికో ఔత్సాహిక పారిశ్రామిక వేత్త తయారు కావాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి చెప్పారు.

**ఏటా నిర్వహించాలి: ఎమ్మెల్యే మాధవి**

నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగమాధవి మాట్లాడుతూ ప్రతి ఇంటికో పారిశ్రామికవేత్త రూపొందాలన్న ప్రభుత్వ ఉద్దేశ్యానికి తగ్గట్టుగా ఔత్సాహికులు రూపొందడంలో ఈ ప్రదర్శన ఒక మంచి ప్రయత్నమని పేర్కొన్నారు. స్వయంశక్తి సంఘాల సభ్యులు రూపొందించే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడం ముఖ్యమని చెప్పారు. జిల్లాలో ప్రతి ఏటా ఈ తరహా ప్రదర్శనలు నిర్వహించేందుకు మంత్రి చొరవ చూపాలని కోరారు.

**కొనుగోళ్లతో ప్రోత్సహించాలి: ఎమ్మెల్యే అదితి**

డ్వాక్రా మహిళలు రూపొందించిన చేతి ఉత్పత్తులు, వస్త్రాలు, హస్తకళాకృతులు వంటి వాటిని కొనుగోలు చేయడం ద్వారా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలని విజయనగరం శాసనసభ్యురాలు అదితి గజపతి అన్నారు.

# బాధితులకు అండగా సీఎంఆర్‌ఎఫ్

**- మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం (చైతన్యరథం): కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచే ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు మాత్రమేనని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ నుండి మంజూరు చేసిన చెక్కుల్ని ఆదివారం బాధితులకు అందజేశారు. మచిలీపట్నం పార్టీ కార్యాలయంలో మంత్రి చేతుల మీదుగా రూ.29 లక్షల విలువైన చెక్కుల్ని 14 మందికి అందజేశారు. వైద్య సేవలకు ఇబ్బందులు ఎదురైన వారికి అండగా నిలవడమే లక్ష్యంగా గతంలో అమలు చేసిన సీఎంఆర్‌ఎఫ్‌ను జగన్ రెడ్డి రాజకీయ కక్షల కోసం రద్దు చేశారని మంత్రి కొల్లు ధ్వజమెత్తారు. వేలాది మంది బాధితులకు సాయం అందించకుండా దగా చేశారు. కానీ, చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే సీఎంఆర్‌ఎఫ్ వ్యవస్థను పునరుద్ధరించి మచిలీపట్నం నియోజకవర్గానికి రూ.29 లక్షలు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. వైద్యారోగ్య వ్యవస్థను జగన్ రెడ్డి నిర్వీర్యంచేస్తే.. చంద్రబాబు వైద్య సేవల్ని పెంచడమే కాకుండా ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నారన్నారు. కిడ్నీ బాధితులకు డయాలసిస్ కేంద్రాలు, ఆస్పత్రుల్లో స్కానింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. త్వరలోనే మరిన్ని మెరుగైన వైద్య సేవల్ని ఆస్పత్రుల్లో అందించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.



**క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించాలి**

సచివాలయాల అడ్మిన్‌లు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం మచిలీపట్నంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయ అడ్మిన్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో సచివాలయ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైందని, పింఛన్ల పంపిణీ సజావుగా సాగేందుకు వారు ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. సచివాలయానికి అడ్మిన్ నాయకుడు లాంటివాడని, సచివాలయంలోని మిగిలిన సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ బందరు అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. బందరును ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడానికి 'నా బంగారు బందరు' కార్యక్రమంతో శ్రీకారం చుట్టామని, నగరంలోని ప్రతి డివిజన్‌ను స్వచ్ఛ డివిజన్ గా తయారు చేయడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని, ఆ దిశగా సచివాలయ ఉద్యోగులు పనిచేస్తూ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రతి సచివాలయ ఉద్యోగి వారి పరిధిలోని సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని, అందుకు ప్రతిరోజు వారు క్షేత్రస్థాయిలో సందర్శించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, అంగన్వాడి, మున్సిపాలిటీ పాఠశాలలకు మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన నిధులను సమకూరుస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, దానిని సద్వినియోగం చేసుకునే విధంగా పట్టభద్రులకు ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్‌పర్సన్ గొర్రెపాటి గోపీచంద్, కూటమి నాయకులు బండి రామకృష్ణ, ఇలియాజ్ బాషా, పల్లపాటి సుబ్రహ్మణ్యం, తలారి సోమశేఖర్, పలువురు కార్పొరేటర్లు, సచివాలయ అడ్మిన్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు హయాంలో పల్లెలకు మహర్దశ

**- పల్లెపండుగలో మంత్రి సవిత**

పెనుకొండ (చైతన్యరథం): సీఎం చంద్రబాబు పాలనలో పల్లెలకు మహర్దశ పడుతోందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం రాంపురం పంచాయతీ మరువపల్లి గ్రామంలో 86 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఆదివారం మంత్రి సవిత భూమిపూజ చేశారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పాలనలో పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పుడు మొదలుపెట్టిన మొదటి దఫా పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయా లన్నారు. త్వరలోనే రెండవ దఫా నిధులను కేటాయించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు మన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగానే దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేక అన్ని రంగాలు నిర్వీర్యం అయ్యాయన్నారు. గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లకు అధికారం లేకుండా చేసి, నిధులను సైతం దారి మళ్లించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సర్పంచ్‌ల గౌరవం పెంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రానికి భారీగా నిధులు కేటాయించి జీవం పోసిందనారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఐదేళ్లలో స్వర్ణాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం

**- పల్లెపండుగలో మంత్రి సుభాష్**

రామచంద్రపురం/కే గంగవరం (చైతన్యరథం): రానున్న ఐదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం ఆయన డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలోని రామచంద్రపురం, కే గంగవరం మండలాలలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాల్లో పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించి ఉపాధి హామీ నిధులతో గ్రామాలలో మౌలిక వసతులైన సీసీ రోడ్లు, డ్రైన్లు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు గ్రామసభ ల ఆమోదం తీసుకున్నామన్నారు. గ్రామసభల ఆమోదం పొందిన పనులను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా భూమి పూజ చేసి సంక్రాంతి నాటికి పూర్తిచేసే విధంగా కార్యచరణ రూపొందించామని తెలిపారు. అందులో భాగంగా ఆదివారం రామచంద్రపురం మండలం వేలం పాలెం గ్రామంలో 23 లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లు, ద్రాక్షారామంలోని నున్న వారి వీధిలో 3 లక్షల 50 వేల రూపాయలతో సీసీ రోడ్డు, కే గంగవరం మండలం బాలాంత్రం గ్రామంలో 31 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మించేందుకు భూమి పూజ నిర్వహించామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను త్వరలోనే బాగుచేస్తామన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గంలో సుమారు 6 కోట్ల 70 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. త్వరలోనే మరిన్ని నిధులు తీసుకొచ్చి రామచంద్రపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడతామని ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. రామచంద్రపురం మండలం వేలంపాలెం గ్రామంలో 17 లక్షల రూపాయల సీఎండీఎఫ్, జడ్.పి.జి.ఎఫ్ నిధులతో నిర్మించిన గ్రామీణ నీటి సరఫరా ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో రామచంద్రపురం, కే గంగవరం ఎంపీడీవోలు పద్మజ్యోతి, శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏఈ యేసురత్నం, వేలం పాలెం, ద్రాక్షారామం బాలాంత్రం సర్పంచులు టేకుమూడి సునీత, కొత్తపల్లి అరుణ, శివరాం, ప్రజా ప్రతినిధులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ..**

## కాలువల మరమ్మతులకు నిధులు

**- గత ప్రభుత్వంలో నిర్లక్ష్యంగా వదిలేసిన సాగునీటి పనులకు మోక్షం**

**- కాకినాడ జిల్లాలో 39 పనులకు రూ.8.97 కోట్లకు ఆమోదం**

కాకినాడ (చైతన్యరథం): కాకినాడ జిల్లాలోని రైతాంగానికి సాగునీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చూసేందుకు సాగు నీటి కాలువలకు అవసరమైన మరమ్మతుల విషయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో అవసరమైన నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో సాగునీటి కాలువల మరమ్మతులు, పూడికతీత, ఇతర మైనర్ పనులను చేపడతారు. 2023లో వచ్చిన మిచౌంగ్ తుపాను ప్రభావానికి కాకినాడ జిల్లాలో పలు సాగునీటి కాలువలకు కట్టలు, గేట్లు, పూడికతీత వంటి సమస్యలు ఏర్పడ్డాయి. తుపాను తగ్గిన వెంటనే ఈ నష్టానికి సంబంధించి జిల్లా అధికారులు 288 పనులు వెంటనే చేయాలని ప్రతిపాదనలు అప్పటి ప్రభుత్వానికి పంపారు. అయితే నాటి ప్రభుత్వం ఆ పనులను కనీసం పట్టించుకోకుండా పక్కన పెట్టేసింది. తాజాగా ఏలేరు రిజర్వాయర్‌కు వరద వచ్చినపుడు ముంపు ప్రాంతాల్లో పవన్ కళ్యాణ్ క్షేత్రస్థాయి పర్యటన జరిపినప్పుడు సాగు నీటి పనులకు సంబంధించిన గతంలో పంపిన ప్రతిపాదనలను అధికారులు గుర్తు చేశారు. దీంతో వెంటనే ఉప ముఖ్యమంత్రి స్పందించి జలవనరుల శాఖ అధికారులతో దీనిపై చర్చించి అత్యవసరం చేయాల్సిన 39 పనులను గుర్తించారు. వీటికి సంబంధించి రూ.8.97 కోట్ల నిధులకు పరిపాలన అనుమతులు లభించాయి. జలవనరుల శాఖ ద్వారా టెండరు నోటీసు వెంటనే ఇచ్చేలా చూడాలని, 2 నెలల్లోగా పనులు పూర్తయ్యేలా చూడాలని జిల్లా అధికారులకు ఉప ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. కాకినాడ రూరల్, ముమ్మిడివరం, పెద్దాపురం, పిఠాపురం, ప్రత్తిపాడు, రామచంద్రపురం నియోజకవర్గాల్లో గుర్తించిన సాగు నీటి పనులు వెంటనే జరగనున్నాయి.

**ఏలేరు రిజర్వాయర్ వరదల పనుల గుర్తింపు**

ఇటీవల వచ్చిన ఏలేరు వరదల్లో నష్టం జరిగిన సాగునీటి పనులను సైతం వెంటనే పూర్తి చేయాలని జిల్లా అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వచ్చిన ఏలేరు వరదలకు కొన్ని చోట్ల కాలువల గట్లు బలహీనం అయ్యాయి. పూడికతీతలు చేయాల్సి ఉంది. అలాగే మరికొన్ని మైనర్ మరమ్మతులు చేయాల్సిన తరుణంలో మొత్తం 87 పనులను దీనిలో గుర్తించారు. దీనికి రూ.5.97 కోట్ల మేర నిధులు అవసరం అవుతాయి. ఈ పనులకు కూడా వెంటనే టెండర్లు పిలవాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. పనులు వెంటనే పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని, వచ్చే పంటకాలం నాటికి రైతాంగానికి ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా సాగేలా చూడాలన్నారు.

